## అంబర్‌పేట సర్కిల్ ఏఎంహెచ్‌వోగా హేమలత

హిమాయత్‌నగర్, మార్చి 14: జీహెచ్ ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16లో గత రెండేండ్ల పాటు విధులు నిర్వహిస్తున్న ఏఎంహెచ్‌వో జ్యోతిబాయి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో గతంలో ఇక్కడే విధులు నిర్వహించిన డాక్టర్ హేమలత రెండోసారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పకడ్బందీగా పారిశుధ్య పనులు జరిగేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## పాన్‌షాప్ పగలగొట్టి.. సిగరెట్లు ఎత్తుకెళ్లి

బంజారాహిల్స్, మార్చి 14: పాన్ షాప్‌లో చోరీకి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఫిలింనగర్‌కు చెందిన కె.చంద్రశేఖర్ బంజారాహిల్స్ రోడ్ నం.2లోని జపనీస్ గార్డెన్ వద్ద ఏడాదిన్నర కాలంగా పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 11న రాత్రి 10గంటలకు షాపు మూసేసి ఇంటికి వెళ్లిన చంద్రశేఖర్.. మరుసటిరోజు ఉదయం పదిన్నరకు వచ్చి చూడగా డోర్‌లాక్ పగలగొట్టి ఉంది. దీంతో షాపు తెరిచిచూడగా సుమారు రూ.31వేలు విలువచేసే సిగరెట్లు, రూ.3వేల నగదు చోరీ అయినట్లు తేలింది. గురువారం బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

బంజారాహిల్స్, మార్చి 14: జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్ట్‌కాలనీ ఫేజ్-1లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారంటూ స్థానికులు సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ డివిజన్ బీఆర్ఎస్ నేత కాటూరి రమేశ్ గురువారం ఆర్డీవోను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్ట్‌కాలనీకి, నందగిరిహిల్స్‌కు నడుమ ప్రభుత్వ స్థలం ఉందని, కొండ ప్రాంతం కావడంతో ఎవరూ పట్టుంచుకోరన్న దీమాతో కొందరు స్థలాన్ని చదును చేసుకుంటూ కబ్జా చేస్తున్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆస్తిపన్ను వసూలు వేగవంతం

### పన్ను చెల్లించని 148 మందికి రెడ్ నోటీసులు

### ఇప్పటి వరకు రూ.18 కోట్ల 84 లక్షల పన్ను వసూలు

### ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి: కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, మార్చి 14: ఆస్తిపన్ను చెల్లింపుకు గడువు తేదీ దగ్గర పడుతుండడంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పన్ను వసూలులో వేగంపెంచారు. ప్రజలకు ఆస్తి పన్నుపై అవగాహన కల్పిస్తూ పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పాత బాకాయిదారులకు 90శాతం వడ్డీని మాఫీ చేస్తూ పదిశాతం వడ్డీతో ఆస్తిపన్ను వసులు చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని రంగంలోకి దింపి పన్ను వసూలు చేస్తున్నారు. బకాయిపడిన వారి నివాసాలు, కార్యాలయాలకు వెళ్లి పన్ను చెల్లించాలని కోరుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 35వేల మంది ఆస్తి పన్నుదారులు ఉండగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ.28కోట్ల డిమాండ్ ఉంది. ఇప్పటి వరకు రూ.18కోట్ల 84లక్షల ఆస్తిపన్ను వసూలు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఇదివరకే పలువురు ఆస్తిపన్ను చెల్లింపుదారులకు డిమాండ్ నోటీసులు అందజేసినట్లు కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. మొండి బాకాయిదారులకు 148 మందికి రెడ్ నోటీసులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

### అపరాధ రుసుము మాఫీపై ప్రచారం...

కార్పొరేషన్ పరిధిలో ఈనెల 31లోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి 90శాతం వడ్డీని మాఫీ చేస్తూ పదిశాతం వడ్డీతో ఆస్తిపన్ను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకన్నది. కాగా ఆస్తి పన్నుదారులకు అవగాహన కోసం అన్ని బస్తీల్లో, కూడళ్ల వద్ద పెక్సీలు ఏర్పాటు చేశారు.

### పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పటునందించండి: కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి పన్నుదారులు అందరూ పన్ను చెలించి కార్పొరేషన్ అభివృద్ధి తోడ్పటునందిచాలన్నారు. పాత బాకాయిదారులు సైతం 10శాతం వడ్డీతో పన్నులను చెల్లించవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

బండ్లగూడ, మార్చి 14: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పదోతరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 18 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నడటంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు మండల విద్యాధికారి రాంరెడ్డి తెలిపారు. శంషాబాద్, గండిపేట్, రాజేంద్రనగర్ మండలాల పరిధిలో మొత్తం 170 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికలు 4640, బాలురు 4499 మొత్తం 9139 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే హాజరు కావాలని సూచించారు.

## మహిళా ప్రజాప్రతినిధిపై దాడి హేయమైన చర్య

కార్పొరేటర్ దేదీప్యను పరామర్శించిన బీఆర్ఎస్ బోరబండ మహిళా నేతలు

వెంగళరావునగర్, మార్చి 14: వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యపై దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ బోరబండ మహిళా నాయకులు అన్నారు. గురువారం వెంగళరావునగర్ కార్పొరేటర్ నివాసానికి చేరుకుని దేదీప్యను వారు పరామర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ దాడి ఘటన తీసుకెళ్తామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ దాడి తమను కలిచివేసిందని చెప్పారు. దేదీప్యను పరామర్శించిన వారిలో జేఎల్ మేరీ, జె.అజయ్‌కుమారి, భాగ్యలక్ష్మి, అఫ్జల్‌బేగం, కుమారి తదితరులు ఉన్నారు.

## సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడి ఊరేగింపు

జూబ్లీహిల్స్‌లోని టీటీడీ వేంకటేశ్వర వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై మాడవీధుల్లో ఊరేగారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. – బంజారాహిల్స్

## ఇఫ్తార్ విందు..

జూబ్లీహిల్స్, వెంగళరావునగర్, మార్చి 14: రహ్మత్‌నగర్ డివిజన్ టి.అంజయ్యనగర్‌లో ముస్లింలు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక నాయకులు ముబీన్ షేక్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇఫ్తార్ పార్టీలో నాయకులు పాల్గొన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరాంనగర్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్ పాల్గొన్నారు.

## వీఆర్‌ఫర్‌యూ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

మణికొండ, మార్చి 14: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని వీఆర్‌ఫర్‌యూ సంస్థ అధ్యక్షుడు బి.బాపూజీ అన్నారు. వీఆర్‌ఫర్‌యూ గ్రూప్ ఆధ్వర్యంలో మణికొండలోని ఆర్‌కే సర్కిల్, గార్డెన్ టెంపుల్ ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. రోజురోజుకు ఎండల తీవ్రత అధికంగా పెరుగుతుండటంతో ప్రధాన రహదారులు, బస్టాప్‌లు, కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కె.రామకృష్ణారెడ్డి, గ్రూప్ కార్యదర్శి డి.సీతారామదాస్, రోకమ్‌కుమార్, పద్మారావు, సాంబశివరావు, నాగేందర్‌రావు, మోహన్‌రావు, శివరామకృష్ణ, పద్మావతి, విజయలక్ష్మి, రాజిరెడ్డి, లక్ష్మణ్, గంగాధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచగతిని మార్చిన కార్ల్‌మార్క్స్

### రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి చంద్రమోహన్

కాటేదాన్ సీఐటీయూ కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 14: ప్రపంచవ్యాప్తంగా ఎందరో మేధావులు, కార్మిక సంఘాలు, కళాకారులు, రాజకీయ పార్టీలు కార్ల్ మార్క్స్ ఆలోచనల ద్వారా ప్రభావితులయ్యారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. కాటేదాన్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కార్ల్ హెన్రిక్ మార్క్స్ 141వ వర్ధంతి నిర్వహించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హాజరయ్యారు. మార్క్స్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన వ్యక్తిగా మార్క్స్ నిలిచారని అన్నారు. మార్క్స్ ఆధునిక సామాజిక శాస్త్ర నిర్మాతల్లో ఒకరని కొనియాడారు. రష్యా విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా 20వ శతాబ్దంలో అనేక దేశాలు మార్క్సిస్టు దేశాలుగా ప్రకటించుకున్నాయన్నారు. వ్లాదిమిర్ లెనిన్, మావో జాడుంగ్, ఫిడెల్ క్యాస్ట్రో, జోసిప్ బ్రోజ్ టిట్టో, క్వామే క్రుమా లాంటి ప్రముఖులు మార్క్స్ తమపై ఎంతోప్రభావం చూపాడని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఆయన రచనలు సమసమాజ నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి.కురుమయ్య, సీఐటీయూ రాజేంద్రరనగర్ మండల కన్వీనింగ్ కమిటీ నాయకులు పార్వతి, బజ్జలకూర స్వామి, భాస్కర్, ప్రవీణ్, సచిన్, బాలరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌కాలనీలో వీడీసీసీ పనులు ప్రారంభం

బంజారాహిల్స్, మార్చి 14: వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో రూ.65లక్షలతో చేపట్టిన వీడీసీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి పనులను గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రత్నదీప్‌లేన్‌లో కొత్తగా వీడీసీసీ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కాలనీలోని పలు వీధుల్లో గతంలోనే సీవరేజీ, మంచినీటి లైన్ పనులు పూర్తయిన నేపథ్యంలో రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కోరారు.

## కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఖైరతాబాద్, మార్చి 14: మూత్రపిండాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ది దక్కన్ హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ రమేశ్ సూచించారు. ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా సోమాజిగూడలోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ మహ్మద్‌తో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో దక్కన్ ఆస్పత్రి ఉపాధ్యక్షుడు కె.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

వెంగళరావునగర్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్సార్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేటలో ఉంటున్న అమర్‌నాథ్ (33) ప్రైవేట్ ఉద్యోగి. గురువారం తెల్లవారుజామున అతడు అపస్మారకస్థితికి చేరుకున్నాడు. ఈ విషయాన్ని అతని మిత్రులు అమర్‌నాథ్ సోదరి హిమబిందుకు తెలిపారు. గత కొంతకాలంగా హృద్రోగంతో బాధపడుతున్న అమర్ నాథ్ వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యాడు. దీంతో స్నేహితులు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో అతడు నిరాకరించాడు. ఈ నేపథ్యంలో ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని ఆస్పత్రికి తరలించేందుకు 108 కు సమాచారమిచ్చారు. అతడు అప్పటికే మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది నిర్ధారించారు. సోదరి హిమబిందు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సంజయ్‌గాంధీకాలనీలో పవర్‌బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హిమాయత్‌నగర్, మార్చి 14: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. గురువారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని సంజయ్‌గాంధీకాలనీలో పవర్ బోర్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభించారు. రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పందిర్ల ప్రసాద్, నర్సింగ్‌గౌడ్, నవీన్, వెంకటేశ్, రామస్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు ప్రారంభం..**

**జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. బోరబండ సైట్-3 సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఓపెన్ జిమ్‌లను ప్రారంభించారు. బోరబండలో వీకర్‌సెక్షన్ అంబేద్కర్‌నగర్‌లో రూ.6 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఏర్పాటుచేసిన పవర్ బోర్‌ను బస్తీ మహిళలతో కలిసి ఆయన ప్రారంభించారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం

ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సైదులు మహారాజ్

హిమాయత్‌నగర్, మార్చి 14: పీడితుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుల జయంతి ఉత్సవాలను గ్రేటర్‌లో ఏప్రిల్ 30 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.సైదులు మహారాజ్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణ, కోకన్వీనర్ పి.నర్సింగ్ తెలిపారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాన్యశ్రీ కాన్షీరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కె.శివరామ, సంతోష్, హర్ష వర్ధన్, హనుమంత్, రమేశ్ పాల్గొన్నారు.

## శ్రీనిధి విశ్వభారతి గౌతమ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

వెంగళరావునగర్, మార్చి 14: మధురానగర్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో గురువారం శ్రీనిధి విశ్వభారతి గౌతమ్ స్కూల్ యూకేజీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. 1వ తరగతిలోకి వెళ్లే చిన్నారులు స్నాతకోత్సవంలో హుషారుగా పట్టాలు అందుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు కొల్లి లక్ష్మణ్, కృష్ణవేణి సర్టిఫికెట్లను అందజేసి చిన్నారులను అభినందించారు. అనంతరం చిన్నారుల చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత, వైస్ ప్రిన్సిపాల్ విమల, రాజేశ్వరి, అనితారావత్, కోఆర్డినేటర్ సాయిరాం, స్వాతి జోసఫ్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్ బడిలో సౌకర్యాలు కల్పించండి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యాయుడు రమేశ్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్ పాఠశాల హెచ్ఎం అనిత పలు సమస్యలు పరిశీలించారు. మూత్రశాలల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. బోరు చెడిపోవడంతో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ పర్యటనలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మద్యపాన నిషేధమే లక్ష్యం

ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేబీ శ్రీధర్

హిమాయత్‌నగర్, మార్చి 14: దేశవ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఉదయలక్ష్మి తెలిపారు. గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యంతో పాటు సంపూర్ణ మద్యపాన నిషేధం కోసం తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మత సామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించి, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు నర్సిస్వామి, పద్మాకర్, నంది కొండల్‌రావు, నవీన్, వాసుదేవరావు, శ్రీనివాస్, భాస్కర్, గణేశ్, అంజనీ దేవి, సుజాత, పావని, సరిత తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల, కురుమలకు ఒకే కార్పొరేషన్ వద్దు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

### షీప్ ఫెడరేషన్ చైర్మన్ పోస్టును కురుమలకే ఇవ్వాలి ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

ఖైరతాబాద్, మార్చి 14 : గొల్ల, కురుమలకు కలిపి ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతించడం లేదని ఎమ్మెల్సీ, తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు ప్రకటన చేయడంపై అభ్యంతరాలు లేవని అన్నారు. కానీ గొల్ల, కురుమలకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల కురుమలకు సరైన న్యాయం జరుగదన్నారు. కురుమలు గొర్రెలు కాస్తూ, ఆ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారని చెప్పారు. గొల్లలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా కురుమల కంటే ముందంజలో ఉన్నారని గుర్తుచేశారు. గొల్ల, కురుమ కార్పొరేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి పునఃసమీక్షించి వేర్వేరుగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే షీప్ ఫెడరేషన్ చైర్మన్ పదవీ కురుమలకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే సీఎంను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ కురుమ సంఘం నాయకులు బూరుగడ్డ నగేశ్, కె.నర్సింహ, రాఘవేందర్, టి.బాలామణి, భూమన్న, శ్రీనివాస్, రమేశ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ఐ ముద్ర వినియోగదారులకు భరోసా: శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు

శంషాబాద్ రూరల్, మార్చి 14: ఐఎస్ఐ ముద్ర వినియోగదారులకు భరోసా అని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం శంషాబాద్ మండలంలోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏసీపీ హాజరై మాట్లాడుతూ.. బీఐఎస్ కేర్ యాప్‌తో తక్షణమే వస్తువుల నాణ్యత పాటించవచ్చని తెలిపారు. హాల్మార్క్ ధ్రువీకరణ పొందిన బంగారు ఆభరణాలు మాత్రమే ఖరీదు చేయాలని సూచించారు. బీఐఎస్ విశాంత్ర శాస్త్రవేత్త ఏఎస్ఎస్సీ శాస్త్రి, జాయింట్ డైరెక్టర్ సుజాత, రాకేశ్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు భారతీయ ప్రమాణాల ఆవశ్యకతపై చర్చాగోష్ఠి నిర్వహించారు. విజేతలకు 10వేల నగదు బహుమతి అందజేశారు.

IN THE COURT OF HON'BLE 1st SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD

S.O.P NO 32 OF 2024

BETWEEN:
Bheemireddy Murali Krishna Reddy & Others ...Petitioners

AND

1. B.N. Rathi Securities Ltd and others ...Respondents
2. To, All Concerned

Please take notice that the petitioner has filed Succession O.P vide SOP No 32 of 2024 on the file of Hon'ble 1st Senior Civil Judge, City Civil Court, at Hyderabad to declare them as successors of Late.Bhimireddy Venkata Jayarami Reddy in Respect of below mention shares and the same Is posted to 10-04-2024. Any persons having objections may appear before the above-named court at 10.30 am on the said date either in person or through an advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.

SCHEDULE OF SHARES

SR.No. 1, DP Details: 120514000327990, Name of Company: Dr. Reddys Lab, Name of Shares held at: B.N. RATHI SECURITIES Ltd., Trading Code: BMR061, Number of Shares: 730.

//BY THE ORDER OF THE COURT//

Sd/- NARAYANDAS JHAWAR
MEGHA JHAWAR, Adcovates
Godawari Colony, Hyderabad, Telangana.
Cell: 9440009495, 9908336554